# [21-B102]

## AT THE END OF FIRST SEMESTER (CBCS PATTERN) EXAMINATION

## GENERAL TELUGU - PRACHEENA TELUGU KAVITHVAM

## (COMMON FOR ALL DEGREE COURSES)

## UG PROGRAM (4 YEARS HONORS)

*(w.e.f. Admitted Batch 2020-21)*

**Time : 3 Hours** **Maximum : 75 Marks**

### విభాగం - అ

I. క్రింది వాటిలో ఒక పద్యానికి ప్రతి పదార్థ తాత్పర్యాలను రాయండి. **(8)**

అ) "కడుఁజనువాడునై పురుషకారియు దక్షుఁడునైన మంత్రి పెం
పదరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁజేసి వారితో
నొడఁబడి పక్ష మేర్పడఁగ నుండఁడుగా, ధనమెట్టి వారికిం
గడుకొని చేయకుండునె జగన్నుత! గర్వము దుర్విమోహమున్"

(లేదా)

ఆ) "వీరాలాపము లాడనేల వినుమీ విశ్వప్రకాశంబుగాఁ
బారావారముఁ గట్టి రాఘవుఁడు కోపస్ఫూర్తి దీపింపఁగా
ఘోరాజిన్ నినుడాసి లావుకలిమిన్ గోటీరయుక్తంబుగాఁ
గ్రూరాస్త్రంబుల మస్తముల్ దునిమి ఘుక్తుల్ వెట్టు 'భూతాళికిన్".

II. క్రింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. **(1×3=3)**

అ) "హరి మర్దింతుమొ? ....... బ్రమథవ్రాతంబు రౌద్రాకృతిన్"

ఆ) "ధరణిపు జక్క గట్టెదరు దక్కి ..... నీతి కొల్పునన్".

III. క్రింది వాటిలో **నాలుగు** వాక్యాలను సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **(4×3=12)**

1. "ఋణములిత్తె యుత్తమ బుద్ధిన్"
2. "ఎలుక మీది కోపమున నిల్లేర్చునట్లు".
3. "చెప్పంగవలయుఁ దగియెడు బుద్ధుల్".
4. "తనువుల స్థిరములు ధనములుకల"
5. "కీర్తి యొక్కటి భువి ఖిలము గాకుండు".

IV. క్రింది వాటిలో **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **(4×3=12)**

1. ఉద్యోగులపట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి.
2. ప్రమథగణం దక్షుని యజ్ఞాన్ని ధ్వంసం చేయగా, అక్కడివారు పడిన పాట్లు ఏవి?
3. ధౌమ్యుని ఉపదేశం తరువాత ఏమి జరిగింది?
4. నలగామరాజు ఎందుకు కలత చెందాడు?
5. తిక్కన కవి గురించి రాయండి?
6. రావణుడు బెదిరించగా విలపిస్తున్న సీతను చూసి హనుమంతుడు ఏమని భావించాడు?

V. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (1×8=8)

1. అ) ప్రజాపాలనలో రాజులు పాటించవలసిన ధర్మాలేవి?

(లేదా)

ఆ) 'దక్షయజ్ఞం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

2. అ) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి. (1×8=8)

(లేదా)

ఆ) 'పలనాటి యుద్ధంలో బాలచంద్రుని యుద్ధకౌశలాన్ని వర్ణించండి.

3. అ) 'రాజనీతి' పాఠ్యభాగం ఆధారంగా నన్నయ కవితారీతులను వివరించండి. (1×8=8)

(లేదా)

ఆ) సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి?

## విభాగం - ఆ

VI. క్రింది వాటిలో **నాలుగు** పదాలను విడదీసి సంధి పేరు రాయండి. (4×1=4)

1. పక్షమేర్పడ.
2. రాజాన్వయ.
3. కట్టెదుర.
4. ఇంధనౌఘ
5. అత్యుగ్రము
6. ఇబ్బంగి.

**VII.** క్రింది వాటిలో **నాలుగు** పదాలకు విగ్రహవాక్యం రాసి, సమాసాల పేర్లు రాయండి. **(4×1=4)**

1. తనయిల్లు
2. సహస్రాక్షుడు
3. కోపానలము
4. మానావమానములు
5. అహీనము
6. శింశుపావృక్షము.

**VIII.** క్రింది వాటిలో **ఒక** అలంకారానికి లక్షణలక్ష్య సమన్వయాలు రాయండి. **(1×4=4)**

1. అంత్యానుప్రాసాలంకారం.
2. ఉత్ప్రేక్షాలంకారం.

**IX.** క్రింది వాటిలో **ఒక** ఛందస్సుకు లక్షణలక్ష్య సమన్వయాలు రాయండి. **(1×4=4)**

1. శార్దూలం.
2. కందం.